# Worksheets for Class-IV

## 1.తెలంగాణ వైభవం

Medium:- All media | Name:- | Subject:- తెలుగు

I. కింది గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

గేయాన్ని వినుటకు ప్లే బటన్ ను నొక్కండి.



తీయ తేనియ సోన నా తెలంగాణ
వీర చరితల కోన నా తెలంగాణ

తరగలై గోదారి – తలస్నాన మయ్యింది
నురగలై కృష్ణమ్మ – నీ కాళ్ళు కడిగింది
తల్లి నీ కడుపులో – తరగనన్నీ గనులు
సింగరేణీ సిరులు – నల్ల బంగరు పొరలు

**అర్థాలు:-**

తేనియ = తేనె

గోదారి = గోదావరి నది

సోన = సన్నని చుక్కలు ( తుంపర )

తరగని = తగ్గనివి

కోన = లోయ

సిరులు = సంపదలు

తరగలు = అలలు

నల్ల బంగారం = బొగ్గు

**భావం:-**

నా తెలంగాణ తియ్యగా ఉండే తేనె తుంపరలు కలిగి,ఎంతో మంది వీరులతో ఉన్నది.గోదావరి అలలతో,తల స్నానం అయ్యింది.కృష్ణా నది నురగలతో నీ కాళ్ళు కడిగింది.అటువంటి తెలంగాణలో తగ్గిపోని సింగరేణి బొగ్గు గనులు ఉన్నాయి.

For more worksheets visit- msbadi.com

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.

Designed by MAHESH MACHARLA.SGT.Mpps kothapet o/c. Jagtial.

LIVEWORKSHEETS